


ఎంతమాత్రం యిబ్బందిపెట్టడు నచ్చచెప్పి ఒప్పిస్తాడు చివరకు తన పిల్లలతోనూ యిలానే ప్రవర్తిస్తాడు

నువ్వు ప్రతి విషయాన్ని చాలా 'సీరియస్‌గా తీసుకుంటావురా! ఇలా అయితే జీవితం నిస్సారంగా వుండదూ? మనిషన్న తర్వాత పట్టువిడుపులు వుండాలి' అని తరచు నచ్చచెప్పేవాణ్ణి

లక్ష్మణా! చాలా పొరబడుతున్నావు జీవితం సాఫీగా నడిచేందుకే ఈ రూల్సు, రెగ్యులేషన్సు తప్పులు చేస్తుండటం మళ్ళీ చేసినవాటిని సరిదిద్దుకోవడం ఒకతరహ అసలు పని చేసే ముందే పూర్వాపరాలు ఆలోచించడం, లాభనష్టాలు బేరీజు వేసుకోవడం రెండవ తరహ నేను రెండవ

# స్థితప్రజ్ఞుడు

## కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

నేను మా రాఘవయ్య బాల్య మిత్రులం ప్రతి రోజూ సాయంకాలం నగరం నడిబొడ్డున వున్న పార్కులో చేరి పిచ్చాపాటీ మాట్లాడుకోవడం మాకు పరిపాటి అతని స్వభావం, నా స్వభావంలో వ్యత్యాసం వున్నా అది మా మైత్రికి అడ్డం కాలేదు శ్రీరామచంద్రునికి, లక్ష్మణునికి స్వభావాలలో ఎంతో వైరుధ్యం వుంది అయినా వారు మంచి మిత్రులు కారా? ఉద్యోగ రీత్యా, బాల్యమిత్రులు పెద్దయిన తర్వాత వేరవుతుంటారు మళ్ళీ పండక్కో పబ్బానికో కానీ కలవరు అదృష్టం కొద్ది మాకు ఉద్యోగాలు పుట్టిన వూళ్ళోనే వచ్చాయి అయినా జిల్లాలు, రాష్ట్రాలు మారటానికి మాదేమైనా కలక్టరు ఉద్యోగమా? ఏదో మాష్టరు గిరీ వెలగబెడుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నాం అయినా మా రోజులువేరు చాలావరకు వున్న వూళ్ళోనే చిన్నచిన్న ఉద్యోగాలు సంపాయించేవారు కానీ యిప్పుడో! పుట్టిన మండలంలో పని చేయకూడదంటారు అదేమిటంటే రాజకీయాలంటారు పుట్టిన దగ్గర్నుంచి న్యూస్‌పేపరు మొహం చూడనివాడు కూడా రాజకీయాల గురించి మాట్లాడేవాడే!

రాఘవయ్యకు ప్రతి విషయంలోనూ కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు వున్నాయి ముక్కుకు సూటిగా పోతాడు జీవితంలో రాజీపడటం అంటే ఏమిటో తెలియదు అలాని ఎదుటివారిని పద్ధతి మనిషిని దిగేముందే లోతు తెలుసుకుంటాను ఇదీ రాఘవయ్య అభిప్రాయం

అతడు రెండు నాల్కల మనిషి కాదు చెప్పింది చేసేవాడు ఒకసారి మా అబ్బాయిని ఇంజనీరు చదివించాలని డబ్బు అడిగాను అప్పుడు వాడన్న మాటలు నా గుండెల్లో గుచ్చుకున్నాయి

లక్ష్మణా! డొనేషన్లు కట్టి పై చదువులు చదివించే ఆర్థిక స్తోమత నీకు లేదు అలాంటప్పుడు అప్పులు చేసి చదివించడం దేనికి? వాడికి యోగ్యతవుంటే యివన్నీ లేకుండానే సంపాయిస్తాడు సీట్లు కొనడం నాకు యిష్టం లేదురా చదువుకునేందుకు సాయం చేయమంటే చేస్తానుగానీ, చదువు కొనేందుకు' కాదు అంటూ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పాడు

వాడు ముందు జాగ్రత్తగల మనిషి స్నేహం వున్న చోట ఆర్థిక సంబంధాలు వుంటే హార్థిక సంబంధాలు తెగిపోతాయంటాడు అవసరానికి మిత్రుడు సాయం చేయలేదే అని నేను బాధపడ్డాను కానీ మరు సంవత్సరం మా అబ్బాయి స్వశక్తితో ఇంజనీరింగు సీటు సంపాయించాడు దాంతో నా మనస్సు కుదుటపడింది రాఘవ సాయం చేయకపోవడం ఒకందుకు మంచిదే అనిపించింది ఎంతైనా అప్పు అప్పేగా, తీర్చకతప్పుతుందా?

రాఘవకున్న ముందు జాగ్రత్తే నాకు వుంటే ఈ ఆర్థిక దుస్థితి నాకు పట్టేది కాదుగదాని వాపోతుంటాను హెడ్మాష్టరు పోస్టు యిస్తామంటూ ఎంతోమంది ముందుకు వచ్చినా, వాడు వున్న వూరు వదల్లేదు 'అదేమిట్రా భవిష్యత్తు పాడుచేసుకుంటావా?' అంటూ వాణ్ణి కేకలేసాను

వాడు చిద్విలాసంగా నవ్వుతూ అన్నాడు పరుగెత్తి పాలు త్రాగటం కంటే నిలబడి నీళ్ళు తాగమన్నారు నేను వేరే వూరు వెళ్ళి ఏమిటి ఒరగబెట్టేది? నాలుగు డబ్బులు సంపాయించడమేగా? తెలివుంటే అది యిక్కడా సాధించవచ్చు

అదెలా? వ్యాపారాలు చేశా? చీటీ పాటలు నడిపి ఐ పి పెట్టా? వ్యంగంగా అన్నాను వాడు అలాంటివాడు కాదని తెలిసినా సరే వుడికించేందుకు

ఒరేయ్! బాగుపడాలంటే యివేవి చేయక్కర్లేదు ఇవన్నీ చేసినవాళ్ళు సుఖంగా వున్నారనుకుంటే అది నీ భ్రమ దేశ జనాభా రోజురోజుకి పెరుగుతూ వుంది అందరికీ తల దాచుకునేందుకు ఓ యిల్లంటూ కావాలిగా! అందుకే వూరుకు దూరంగా కాస్త జాగా

కొనిపడేస్తే చాలు పది సంవత్సరాలు తర్వాత అదే లక్షలు పలుకుతుంది అన్నాడు రాఘవ

మన తాతలనాటి నుంచి స్థలాల రేటు యిలానే వుంది ఎదుగూ బొదుగూలేదు ఇప్పుడు అకస్మాత్తుగా నువ్వు మార్పు వస్తుందటే నమ్మే వెర్రి నాగన్నను కాదు అన్నాను

కాలం మారిందిరా! సైన్స్ అభివృద్ధి చెందటంతో పాటు కొత్తసమస్యలు పుట్టుకొచ్చాయి పూర్వం కరువులు, కాటకాలు, కలరా, ప్లేగు, మహమ్మారీ లాంటి బయంకరమైన జబ్బులు, వరదలు రావడం వల్ల విపరీతమైన జన నష్టం కలిగేది చాలా రోగాలకు మందులే వుండేవికావు కానీ యిప్పుడో? దాదాపు అన్ని రోగాలకు మందులు కనిపెట్టారు వానలు, వరదలు, ఘుంపులు గురించి ముందుగానే చెప్పగలుగుతున్నారు అందుకే మరణాల సంఖ్య బాగా తగ్గిపోయింది ఇది మంచిదే! దీనితోపాటు జననాల సంఖ్యకూడా తగ్గితే బేలన్స్ అయ్యేది దేశంలో నిరక్ష్యరాస్యులు ఎక్కువగా వుండటం వల్ల మనదేశంలో ఇది సాద్యపడదు అందుకే ఇళ్ళ స్థలాలు కరువవుతాయి పొలాలను స్థలాలుగా మార్చాల్సివస్తుంది అందుకే ఓ ఎకరమో, అరఎకరమో వూరు చివర కొనిపారేయ్ కలక్టరు ఉద్యోగం కంటే బేముగ్గా వుంటుంది

అతని మాటల్లో సారముందని నాకు ఆనాడు తెలియలేదు అందుకే బ్యాంకులో డబ్బు దాచుకుని ఎల్ ఐ సి కట్టి తృప్తిపడేవాణ్ణి అదే వాడు వూరు బయట అప్పుడు కాస్త, అప్పుడు కాస్త, అప్పో సప్పోచేసి స్థలాలు కొన్నాడు పట్నణ్ణంగావున్న మా వూరు క్రమంగా నగరంగా మారిపోయింది రాఘవ కొన్న పొలాలకు, స్థలాలకు మంచి రేటు పలికింది దాంతో వాడు లక్షాదికారి అయ్యాడు నేను మాత్రం యిలానే వున్నాను

అయినా మా సంబంధాల్లో పెద్ద మార్పంటూ లేదు ఉన్న ఒక్క ఆడపిల్ల పెళ్ళిచేసేందుకు డబ్బు దొరక్క అటూ యిటూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూంటే రాఘవే మా యింటికి నేరుగా వచ్చాడు

లక్ష్మణా! నువ్వు నన్ను సరిగ్గా అర్థం చేసుకోలేదురా! నాకు స్నేహితులంటూ వుంటే నీ లాంటివారు యిద్దరో ముగ్గురో! ఏమీ తెలియని వయస్సులోనే స్నేహం కుదురుతుంది ముడిపడుతుంది ఆ తర్వాత ఏర్పడ్డ సంబంధాలన్నీ డబ్బు, హోదాకు సంబంధించినవి మనస్ఫూర్తిగా వుండవు అవన్నీ వ్యాపార సంబందాలు లక్ష్మణా! అప్పంటే యివ్వనేమోగానీ ఆపదలో ఆదుకోనని ఎలా అనుకున్నావు? ఒకరికొకరు సాయం చేయకపోతే మళ్ళీ ఈ మైత్రీ, సంబందాలు ఎందుకు? నాటకమా? అంటూ 20 వేల రూపాయలు చేతుల్లోవుంచి వెనక్కు తిరిగిచూడకుండా వెళ్ళిపోయాడు


రాఘవకు వున్న యిద్దరూ మగపిల్లలే 'ఒకడి కాళ్ళుపట్టుకోవాల్సిన అవసరం లేదురా' అని నేను అతనితో అంటూవుండేవాణ్ని ఎందులో వుండె కష్టాలు అందులో వుంటాయిరా అంటూ వేదాంత దోరణిలో మాట్లాడేవాడు

రాఘవ పెద్దాడి పెళ్ళి అయ్యింది కోడలు చాలా సంపన్న కుటుంబం నుంచే వచ్చింది వచ్చీ రాగానె అత్తమామలతో స్పష్టంగా చెప్పేసింది మీతరాలు వేరు మా తరాలువేరు మీకు మాకు పొత్తు కుదరదు మేము వేరే కాపురం పెడతాం'

అందుకు రాఘవ ఆశ్చర్యపోలేదు పైగా ఎంతగానో సంతోషించాడు అదేమిట్రా అంటే అది అంతేరా అంటూ మళ్ళీ అదే చిరునవ్వు నవ్వాడు నాకుమాత్రం చాలా బాద కలిగింది కనిపెంచిన తల్లిదండ్రులను కాదని కొడుకులు అలా వెళ్ళిపోవడం ఎంత అన్యాయం అని విచారం వ్యక్తం చేశాను

అప్పుడు రాఘవ అన్న మాటలు నిజంగా వేదవాక్కులు మనం ఎదుటివారికి యిబ్బంది కలిగించం కదాని ఎదుటివారు మనల్ని గౌరవంగా, సుఖంగా చూడరు మనల్ని యిబ్బంది పెడదామని ప్రయత్నిస్తారు అందుకే మనం మన జాగ్రత్తలో వుండాలి కరవకపోయినా కనీసం బుసయినా


# తెలుగులో న్యాయశాస్త్ర పుస్తకములు




రూ 26 50 రూ 10 25 రూ 15 75 రూ 12 75 రూ 29 50


శిక్షకు గురి అయ్యే నేరములు ఏవి? — సాక్ష్యం అంటే ఏమిటి? సాక్ష్యం చెప్పడానికి ఎవరెవరు అర్హులు? రక రకాల నేరాలను, పోలీసు కర్తవ్యాలను, దర్యాప్తు విధానాలను, నిజమైన నేరస్తులను కనుగొనే పోలీసువారి బాధ్యతలను, రాష్ట్రపతి, గవర్నరు, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వాటి సభ్యులు, వీరి ఎన్నికలు వీటన్నింటికి ఏర్పడియున్న చట్ట విధులను విధానాలను తెలియజేస్తున్న పుస్తకములు. మీ ఊరిలోని అన్ని బుక్‌షాపులలోను లభిస్తాయి.

పుస్తకములు కొనదలచేవారు పుస్తకము వెలతో రూ 3 50 చేర్చి MO పంపండి

**BALAJI PUBLICATIONS**
**103, PYCROFTS ROAD MADRAS-600 014**

ధర్మపథం

# స్వయంవర సంప్రదాయం




విద్య పూర్తి చేసిన తర్వాత పురుషుడు తన వివాహానికయి తగిన కన్యను వెదికి తెలియ జేయవలసినదని తన హితులని పలు చోట్లకు పంపుట, వారు కన్యను నిశ్చయించి, కన్య తండ్రికి తమ సమ్మతిని తెలుపగా, ఆయన వరునకు కన్యాదానము చేయుట భారతీయ సంప్రదాయం. రాజ్య పాలకులైన క్షత్రియులు మాత్రం, తమ గౌరవానికి భంగమనే ఉద్దేశంచేత కన్యాన్వేషణకు ఎవరినీ పంపేదిలేదు. మరి రాజకన్యలకు వివాహం జరగడమెట్లా? అందుకోసమే స్వయంవర పద్ధతి ఏర్పడినది.

అది రెండు విధాలుగా ఉన్నట్లు కానవస్తున్నది.

మొదటిది- తగిన వీరుని ఎన్నుకొనుటకు సామాన్యులకు నెగ్గుటకు అవకాశం లేని కఠిన పరీక్ష పెట్టి అందులో నెగ్గిన వానికె తమ కన్యనిచ్చి వివాహము చేయుదమని ప్రకటన చేయుదురు.

శ్రీరాముడు జానకీదేవిని వివాహమాడుట ఈ పద్ధతిని అనుసరించియే! జనకుడు- గొప్ప బలశాలురకు తప్ప ఇతరులకు ఎక్కుపెట్టరాని శివధనుస్సు ఎక్కు పెట్టిన వానికే తనపుత్రిక నిత్తునని ప్రకటించెను. పెక్కుమందికి దానిని ఎత్తుటయే సాధ్యము కాలేదు. శ్రీరాముడు దానిని అవలీలగా ఎత్తి ఎక్కుపెట్టబోగా ఆ ధనుస్సే భగ్నమయినది. విజయమ్ము సాధించిన ఆతనికి జానకీదేవి భార్య అయినది.

ఈ విధముగనే పాంచాల దేశాధిపతి ద్రుపదుడు తన పుత్రికయగు కృష్ణ కుమారికి తగిన వరుని నిర్ణయించుటకు మత్స్య యంత్రమును వ్రేలగట్టి, దాని నీడను మాత్రము చూచి దానిని భేదించిన వానికి ఆమె నిత్తునని ప్రకటించెను. ఒక్క అర్జుననికి తప్ప మరి ఎవ్వరికిని దానిని కొట్టుట సాధ్యపడలేదు. ద్రుపద పుత్రి పాండవపత్ని అయినది.

రెండవది- "మా పుత్రిక స్వయముగా వరుని ఎన్నుకొనును. ఆమెను పరిగ్రహింపదలచిన రాజులు రావచ్చును." అని కన్యాదాత ప్రకటించుట. రాజులందరును వరుసగా కూరుచుండగా, కన్య తనకు నచ్చిన వాని మెడలో పూలమాల వేయగా, ఆతడామెను తోడుకొని తన యూరికేగి వివాహమాడుట! అతడు- తన్నెదిరించిన వారి నందరిని ఓడింప గలిగినవాడై యుండును.

కన్య తాను ప్రేమించిన యాతనినే పెండ్లాడ నిశ్చయించిన సంగతి తెలిసినను, తండ్రి స్వయంవరమునే చాటించును గాని "నా కుమార్తెను నీవు వివాహమాడవలెను" అని వరుని ప్రార్థించడు. ఇది సంప్రదాయ విరుద్ధమని అతని భావన.

నల, దమయంతులకు పరస్పరము అనురాగమున్నదని తెలిసినను విదర్భాధిపతి స్వయంవరమును చాటించుటయు, అందు దమయంతి నలుని వరించుటయు అందరు ఎరిగినదే

ఈ కాలములో మాత్రము పద్ధతి వ్యత్యస్తమయి కన్యాదాతయే వరాన్వేషణ చేయవలసి వచ్చుచున్నది.

-బులుసు వేంకట రమణయ్య

కొట్టాలి. లేకపోతే తోకపట్టుకు ఆడిస్తారు."

ఇలా అనటమే కాదు పెద్దకొడుకు వాటా పెద్దవాడికి రాసి యిచ్చేశాడు. వాడితో దాదాపు సంబంధాలు తెగతెంపులు చేసుకున్నాడు. అలాని కక్ష కట్టలేదు.

ఆ రోజు సాయంత్రం యధాప్రకారం పార్కులో కూర్చుని మాట్లాడుకుంటున్నాం. మధ్యలో వాడు అన్నాడు "మా పెద్దబ్బాయీ కోడలూ వచ్చారు రా! ఇక్కడే వుండిపోతారుట!"

నేను విని సంతోషించాను. ఎంత చల్లనివార్త. వాళ్ళు తమ తప్పు తెలుసుకుని కలిసివుండేందుకు వచ్చారంటే నిజంగా రాఘవ అదృష్టవంతుడని సంబరపడిపోయాను. కానీ రాఘవ అన్న మాటలతో నేను నీరుకారిపోయాను.

"నేను రెండు రోజులు వుండమన్నాను. అతిథులకు ఆ మాత్రం గౌరవం యివ్వాలిగా! శాశ్వతంగా మాతో కలిసి వుండటం కుదరదని చెప్పేశాను."

"అదేమిటి? పంతాలకు పోయి కన్న కొడుకును దూరం చేసుకుంటావా?" కొంచెం కోపంగానే అన్నాను.

"లక్ష్మణా! నీకు తెలియదురా యీ లోకం. అంతా స్వార్థపూరితం. ఎవరు ఎటువంటివారో తెలుసుకు మసలాలి. వాళ్ళు మామీద ప్రేమ వుండి రావడం కాదు. ఇద్దరుగా వున్నంతకాలం టింగురంగా అంటూ జల్సాగా తిరిగారు. ఇప్పుడు యిద్దరికి ముగ్గురయ్యారు. వాళ్ళు వూరంతా బలాదూరు తిరగాలంటే, పిల్లవాడు కంటకం అయ్యాడు. ఇంట్లో చూసే పెద్ద దిక్కు లేదు. పని వాళ్ళను పెట్టుకుంటే వాళ్ళు వున్న చెంబు తపాళాలతో సహా వుడాయిస్తున్నారు. అందుకే ఉచిత సేవలు చేయించుకునేందుకు మేం కావాల్సి వచ్చాం. అంతేగానీ అమ్మా నాన్నల మీద ప్రేమతో వాళ్ళు మా దగ్గరకు రాలేదు. రేపు ఈ పబ్బం గడవగానే మా గుడిసె మీద దెబ్బ కొట్టి వుడాయిస్తారు" అని రాఘవ ఆక్రోశంగా, బాధగా అంటుంటే నిజంగా నేను చలించిపోయాను.

ఎందుకు రాఘవ బాధ పడుతున్నాడని కాదు. రాఘవలాంటి వాళ్ళి కూడా లోకం ఎంత యిరకాటంలో పెడుతుందాని. □